క్లుప్తంగా

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

కేసముద్రం : రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ చిత్రపటాలకు బీఆర్ఎస్ నాయకులు, దివ్యాంగులు గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సర్పంచ్ సారయ్య, అల్లి భీరయ్య తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాదారుకు మంత్రి పీఏ సహకారం



మహబూబాబాద్ రూరల్ : తమ భూమిని కబ్జా చేసిన టీఎస్ఎస్ కళాకారులు సార వెంకటేష్‌కు మంత్రి సత్యవతి రాథోడ్ పీఏ ప్రణయ్ సహకారం ఉందని మండలంలోని లక్ష్మీపురం (బ్రాహ్మణపల్లి)కి చెందిన ఉప్పలమ్మ–ఎల్లయ్య దంపతులతోపాటు వారి కొడుకు, కోడలు సురేష్, రజిత తెలిపారు. రూరల్ పోలీసు స్టేషన్ సమీపంలో గురువారం వారు విలేకరుల ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. లక్ష్మీపురంలో సుమారు 70 ఏళ్ల క్రితం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తాము 20 గుంటల భూమిని పోడు చేసుకోగా వెంకటేష్ అక్రమించాడని చెప్పారు. ప్రశ్నిస్తే తమను కొట్టి హత్యాయత్నం చేశాడని ఆరోపించారు. తమ కుటుంబానికి వెంకటేష్ నుంచి ప్రాణహాని ఉందన్నారు.

అనాథ బాలలకు దుప్పట్ల పంపిణీ



గార్ల : జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గంది సీతారాం–గీత దంపతులు మండల కేంద్రంలోని బాలభవన్‌లోని అనాథ బాలలకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు సీహెచ్.శ్రీనివాస్ మాట్లాడారు. సీతారాం–గీత దంపతులు ఎనిమిదేళ్లుగా పేదలు, వృద్ధులు, అనాథలకు సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, నాయకులు బుడాన్, రావూరి ప్రశాంత్, జవ్వాజి శ్రీనివాస్, జిగట వెంకన్న, మణికుమార్, దిలీప్, కిరణ్‌కుమార్, శేఖర్, శ్రావణి, కవిత పాల్గొన్నారు.

28 నుంచి మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్

మహబూబాబాద్ అర్బన్ : జిల్లా కేంద్రంలోని అనంతారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బీ–ఫార్మసీ గురుకుల కళాశాలలో ఈనెల 28 నుంచి మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వాసంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన సెంటర్ ఫర్ సెల్యూలర్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ), బెంగుళూరుకు చెందిన విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నాలజికల్ మ్యూజియం సహకారంతో జన్యు ఆరోగ్య సమాధానం, సమాచార విజ్ఞాన ప్రదర్శన మొబైల్ సైన్స్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్ ఈనెల 28 నుంచి 30 వరకు కళాశాల ప్రాంతంలో ఉంటుందని వివరించారు. ఈ అవకాశాన్ని 9వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌కు ప్రజాదరణ

డోర్నకల్ : ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని, పార్టీ ఆధ్వర్యంలో పాలన కోరుకుంటున్నారని కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూపాల్‌నాయక్ తెలిపారు. మండలంలోని మన్నెగూడెంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం చెక్కు చెదరలేదని చెప్పారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలోని నాయకుల సహకారంతో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు రఘురామిరెడ్డి, డీవై.గిరి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి

కురవి : దివ్యాంగులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక (ఎన్పీఆర్డీ) జిల్లా కార్యదర్శి సయ్యద్ ఖాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాకు తగట్టు దివ్యాంగులకు పథకాలు అమలు చేయాలని, వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవన్నారు. సమావేశంలో నాయకులు రవి గౌరమ్మ, మద్దెల సీతయ్య, రవి, కర్నాటి మల్లికార్జున్, బ్రహ్మం, సత్యం, బత్తిని వెంకన్న పాల్గొన్నారు.

డోర్నకల్ : మాట్లాడుతున్న జెడ్పీటీసీ కమల



మహబూబాబాద్ రూరల్: చిత్రలేఖన పోటీలో..



కురవి : ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



చంద్రయాన్–3 విజయోత్సవాలు

డోర్నకల్ : చంద్రయాన్–3 విజయాన్ని పురస్కరించుకుని మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో లియో క్లబ్ ఆఫ్ లియాం ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడాసామగ్రి అందజేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పాడిశెట్టి కమల రామనాథం హాజరై మాట్లాడారు. చంద్రయాన్–3 విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని జెడ్పీటీసీ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విత్తనాల సుధాకర్, ఎంపీటీసీ కొండపల్లి విజయ్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని కంబాలపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించారు. అనంతరం హెచ్ఎం రమేష్‌బాబు మాట్లాడారు. పోటీలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే దిశగా తోడ్పడతాయని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రాంనర్సయ్య, గురునాథరావు, ఉప్పలయ్య, శ్రీధర్‌రెడ్డి, సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

కురవి : స్థానిక సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు మండల కేంద్రంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అల్వాల కార్తీక్ మాట్లాడారు. చంద్రయాన్–3 చందమామపై అడిగిడడం గర్వకారణమన్నారు.

సక్సెస్‌లో తొర్రూరు ముద్దుబిడ్డ



రమేష్

తొర్రూరు రూరల్ : ఇస్రో ఆధ్వర్యంలో ప్రయోగించిన చంద్రయాన్–3 సక్సెస్‌లో మండలంలోని కస్నాతండాకు చెందిన బానోత్ రమేష్ భాగస్వామి అయ్యారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన గిరిజన యువకుడు రమేష్ కొన్నేళ్లుగా ఇస్రో కమ్యూనికేషన్ విభాగంలో శాస్త్రవేత్తగా పని చేస్తున్నాడు. ఆయన చంద్రయాన్–2, చంద్రయాన్–3లో ప్రయోగాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మీడియాతో ఫోన్‌లో మాట్లాడారు. తాను రెండుసార్లు చంద్రయాన్ ప్రయోగంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా గార్ల వాసి సేవలు



వెంకటనారాయణ

గార్ల : చంద్రయాన్–3 ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్‌గా మండల కేంద్రానికి చెందిన డాక్టర్ గంజి వెంకట నారాయణ విధులు నిర్వర్తించారు. జూలై 14న చంద్రయాన్–3 లాంచ్ అయిన సమయంలో శ్రీహరికోటలో మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఉద్యోగానికి లోనైనట్టు ఆయన మీడియాకు ఫోన్ ద్వారా తెలిపారు.

శాస్త్రవేత్త రమేష్ తల్లిదండ్రులకు సన్మానం



రమేష్ తల్లిదండ్రులను సన్మానిస్తున్న సర్పంచ్ బాలాజీ

మహబూబాబాద్ రూరల్ : చంద్రయాన్–3 ప్రయోగంలో విధులు నిర్వహించిన మండలంలోని సోమ్లాతండాకు చెందిన శాస్త్రవేత్త భూక్యా రమేష్ తల్లిదండ్రులు భూక్యా లక్ష్మి–భీముడులను సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. అనంతరం సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ మాట్లాడారు. ఇస్రో శాస్త్రవేత్తగా గ్రామానికి చెందిన రమేష్ చంద్రయాన్–3 ప్రయోగంలో భాగస్వామి కావడం గ్రామ కీర్తిని ఇనుమడింపజేస్తోందని తెలిపారు. రమేష్‌ను శాస్త్రవేత్తగా ఎదిగేలా శ్రమించిన అతడి తల్లిదండ్రులు అభినందనీయులను కొనియాడారు. రమేశ్ తండ్రి భీముడు మాట్లాడుతూ తాను వ్యవసాయం చేస్తూ ముగ్గురు కొడుకులను చదివించినట్టు తెలిపారు. రమేష్ చదువుల్లో మేటిగా నిలిచి ఇస్రోలో శాస్త్రవేత్త ఉద్యోగం సాధించడమే కాకుండా చంద్రయాన్–3 ప్రయోగంలో విధులు నిర్వహించడం తమకు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్య అమర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ కళ్లు తెరిపించాలి



గూడూరు : మాట్లాడుతున్న శ్రీకృష్ణ శాల్కర్



కొత్తగూడ : మాట్లాడుతున్న నారాయణరావు

● గోవా ఎమ్మెల్యే శ్రీకృష్ణ శాల్కర్

గూడూరు : ఈనెల 27న ఖమ్మం జిల్లాలో జరగనున్న బహిరంగ సభతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కళ్లు తెరిపించాలని గోవా ఎమ్మెల్యే శ్రీకృష్ణ శాల్కర్, బీజేపీ అనుబంధ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ శ్రేణులకు సూచించారు. మండలంలోని తార్యతండాలోని తన నివాసంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకృష్ణ శాల్కర్, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్‌నాయక్ మాట్లాడారు. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీలు మోహన్‌రావు, చాడ సురేష్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర' పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

కొత్తగూడ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఒరిస్సా ఎమ్మెల్యే కోడూరి నారాయణరావు శ్రేణులకు సూచించారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేఖతను అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. ములుగు నియోజకవర్గంలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు రమేష్, కృష్ణ, భుక్య రాజునాయక్, నవీన్‌నాయక్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



కురవి : మాట్లాడుతున్న బుధాన్ ముర్ము

బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

కురవి : బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని ఒడిశా రాష్ట్రంలోని సరస్కాన ఎమ్మెల్యే బుధాన్ ముర్ము కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గుగులోత్ దేవిక నాయక్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజు, నాయకులు కొణతం పెంటయ్య, నర్సింగం అశోక్, కోడి రామకృష్ణ, మాలోత్ వెంకన్న, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతికి ప్రతీక 'తీజ్'



తీజ్ వేడుకలో పాల్గొన్న ఉషా దయాకర్‌రావు

పెద్దవంగర : తీజ్ పండుగను గిరిజన సంస్కృతికి ప్రతీకగా ఎర్రబెల్లి ట్రస్టు చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు అభివర్ణించారు. మండలంలోని పడమటితండాలో గురువారం నిర్వహించిన తీజ్ వేడుకలో ఆమె పాల్గొని గిరిజన యువతులతో కలసి ఆడిపాడారు. అనంతరం సర్పంచ్ ధరావత్ రాజేందర్ నాయక్‌తో కలిసి ఉష మాట్లాడారు. ఆరోగ్యాన్ని, ఐకమత్యాన్ని చాటే తీజ్ పండగ నేపథ్యం గొప్పదన్నారు. ఆడపడుచుల చేత ప్రారంభిస్తే పాడి పంటలు బాగా పండుతాయన్న విశ్వాసంతో వేడుక చేపడతారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బానోతు విజయ సోమన్న, పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, నాయకులు శ్రీరాం సుధీర్, సంజయ్, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాల పెంపే ధ్యేయం



మాట్లాడుతున్న బుచ్చయ్య

తొర్రూరు : ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడమే ధ్యేయంగా శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాభివృద్ధి అధికారి మహంకాళి బుచ్చయ్య తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన శిబిరం గురువారం ప్రారంభమైంది. ఈ సదర్భంగా బుచ్చయ్య మాట్లాడారు. విద్యార్థులకు చదవడం, రాయడంలో మెళకువలు నేర్పించి మెరికల్లా తయారు చేయాలని సూచించారు. అభ్యసన సామర్థ్యాలు పెరిగితే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని చెప్పారు. విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు నిత్యం పరిశీలించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి తుమ్మ వెంకటేశ్వర్లు, హెచ్ఎం బీవీ.రావు, పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

డోర్నకల్ : సీపీఎస్‌ను రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన ఆ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగ అభివృద్ధికి ఫెడరేషన్ నిత్యం పోరాడుతుందని తెలిఆపరు. ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, ఉద్యోగోన్నతులు కల్పించాలని, పీఆర్సీ బకాయిలను చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నామా వెంకటేశ్వర్లు, వివేక్, అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, మారెడ్డి, సోమనబోయిన శ్రీను, మధు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో చొరవ



డోర్నకల్ : మున్సిపాల్టీ పరిధిలోని ప్రజాసమస్యల పరిష్కారంలో చొరవ తీసుకుంటున్నట్టు మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. స్థానిక మున్సిపాల్టీలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ మున్సిపాల్టీ పరిధిలో చేపట్టిన పర్యటన విజయవంతం చేసినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే పర్యటనలో వెలుగు చూసిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కౌన్సిలర్లు పర్వీన్ సుల్తానా, పోటు జనార్ధన్, హేమ చంద్రశేఖర్, బసిక అశోక్, కోఆప్షన్ సభ్యులు రాంభద్రం, అజిత్‌మియా పాల్గొన్నారు.

బాధిత రైతులకు పరిహారం చెల్లించాలి

మరిపెడ : అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బానాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధితులకు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. సమావేశంలో నాయకులు దేవయ్య, అనంతచారి, ఉప్పలయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి ఓటరు జాబితా ప్రదర్శన



గార్ల : మాట్లాడుతున్న తహసీల్దార్ స్వాతి బిందు

గార్ల : ఈనెల 26 నుంచి రెండ్రోజులపాటు పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాను ప్రదర్శిస్తామని తహసీల్దార్ స్వాతిబిందు తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటరు జాబితాలోని పేర్లలో తప్పులు, మృతుల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, తదితరాలపై బీఎల్‌ఓలకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 20 వరకు కొత్త ఓటర్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



బయ్యారం : మాట్లాడుతున్న తహసీల్దార్

జాబితాను పరిశీలించుకోండి

బయ్యారం : బీఎల్‌ఓల వద్ద ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని తహసీల్దార్ భగవాన్‌రెడ్డి సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 26, 27, వచ్చే నెల 2, 3 తేదీల్లో పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌ఓలు ఉంటారని తెలిపారు. జాబితాను పరిశీలించి మార్పులు, చేర్పులు చేయించుకోవాలని సూచించారు. సమావేశంలో నాయబ్ తహసీల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.

పాపన్న జీవితం స్ఫూర్తిదాయకం



అభివాదం చేస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్ : సర్దార్ సర్వాయి పాపన్న జీవితం బహుజనులకు స్ఫూర్తిదాయకమని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పద్మశాలీ భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన పాపన్న జయంతి వారోత్సవాల్లో రమేష్ పాల్గొని మాట్లాడారు. నిజాం, రాజరిక పాలనను వ్యతిరేకిస్తూ పోరాడిన ధైర్యశాలిగా అభివర్ణించారు. పాపన్న చరిత్రను పాఠ్యంశంలో చేర్చి భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిత్తనూరి శ్రీనివాస్, ముత్యం వెంకన్న, బూర వెంకన్న, మద్దెల సాంబయ్య, గోపగాని వెంకట్‌గౌడ్, మంద రామారావు, బుడిగే భద్రసేనా, గాడిపెల్లి శేఖర్, మద్దెల శ్రీనివాస్, లింగాల వీరభద్రం, ముంజాల సదానందం, బొమ్మగాని మహేష్, గద్దం సమ్మయ్య, ముంజాల సంజీవ, బైరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా లక్ష్మణ్



మహబూబాబాద్ అర్బన్ : బీజేపీ అనుబంధ బీజేవైఎం జిల్లా నాయకుడుగా కొనసాగిన బోయినపల్లి లక్ష్మణ్‌ను పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

శివవర్ధన్‌రెడ్డి నియామకం



కేసముద్రం : బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా పెనుగొండ గ్రామానికి చెందిన మాధవపెద్ది శివవర్ధన్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఎంపీపీకి ఎమ్మెల్యే పరామర్శ

చిన్నగూడూరు : చిన్నగూడూరు ఎంపీపీ వల్లూరి పద్మను ఆమె తండ్రి పంట రాంనర్సింహారెడ్డి ఇటీవల మృతి చెందిన సందర్భంగా మండలంలోని జయ్యారంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించారు. తొలుత రాంనర్సింహారెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు.

దంటకుంటతండాలో..

మరిపెడ రూరల్ : మరిపెడ మండలంలోని దంటకుంటతండాకు చెందిన భూక్య విజయ్ (30) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ పరామర్శించారు. విజయ్ మృతదేహానికి నివాళులర్పించారు.

27న గద్దర్ సంస్మరణ సభ

కొత్తగూడ : తుడుందెబ్బ, ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27న నర్సంపేటలో గద్దర్, జహీర్ అలీ ఖాన్ సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి తెలిపారు. మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహం వద్ద సంస్మరణ సభ వాల్‌పోస్టర్లను రవి ఆవిష్కరించి మాట్లాడారు.

'బీజేపీకి వణుకు'

నెల్లికుదురు : కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరుగుతుండడంతో బీజేపీకి వణుకు పుడుతోందని మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలోని గెస్ట్‌హౌజ్‌లో మండలంలోని రత్తిరాం తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుగులోతు నెహ్రూనాయక్‌తోపాటు పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి. ఈ సందర్భంగా వారికి వెంకటేశ్వర్లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్‌పై హుస్సేన్ నాయక్ అవివేకమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

ఆర్థికసాయం

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని బేతోలు గ్రామంలోని సీనియర్ తాపీ మేస్త్రీ మల్సూర్ అలీ ఖాన్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ బండారి లక్ష్మీపతి రూ.5 వేల సాయం అందించారు.

ప్రజల్లో ఉండి సేవ చేస్తా

గంగారం : ములుగు నియోజకవర్గంలోని ప్రజల్లో ఉంటూ సేవ చేయనున్నట్టు టీడబ్ల్యూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కృష్ణప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రజల సమస్యలపై పోరాడనున్నట్టు తెలిపారు.

బియ్యం సాయం

కేసముద్రం : కేసముద్రం స్టేషన్ శివారు కట్టుకాలువతండాకు చెందిన భుక్యా బిచ్చు ఇద్దరు కొడుకులు వేర్వేరు ప్రమాదాల్లో మృతి చెందగా అతడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు గుగులోతు వీరూనాయక్ క్వింటా బియ్యం సాయం చేశారు.

కేజీ టు పీజీ అమలులో ప్రభుత్వం విఫలం

తొర్రూరు : కేజీ టు పీజీ ఉచిత విద్య అమలులో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ట మధు విమర్శించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం నిర్వహించిన మండల మహాసభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు.

స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

కేసముద్రం : విద్యార్థులు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాకేష్, కేయూ కమిటీ కార్యదర్శి శ్రావణ్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలపగా రాకేష్, శ్రావణ్ మాట్లాడారు. కార్యక్రమంలో భుక్యా గణేష్, బానోతు మోహన్, సందీప్, పవన్ పాల్గొన్నారు.

ఎస్సెస్సీ టాపర్లకు నగదు బకరణ

కురవి : మండలంలోని రాజోలులోని జెడ్పీ స్కూల్‌లో గతేడాది ఎస్సెస్సీలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు సర్పంచ్ ఆధ్వర్యంలో నగదు బహూకరించారు. 9.5 జీపీఏ సాధించిన సర్పంచ్ మస్తాన్, వేమిశెట్టి చంద్రయ్య, హెచ్ఎం బాలాజీలు రూ.5 వేల చొప్పున అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన సంగీత, యశ్వంత్‌లకు సర్పంచ్ మస్తాన్ రూ.3 వేల చొప్పున అందించారు. దాతలు మస్తాన్, వేమిశెట్టి చంద్రయ్య, బాలాజీలతోపాటు పాఠశాలకు శాశ్వత చందాదారులుగా విద్యార్థులకు నగదు బహుమతిని ఇచ్చేందుకు హామీ ఇచ్చిన కేదాసు వాసుదేవ్, రాచగొల్ల సత్యంలను ఉపాధ్యాయులు సత్కరించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ

గూడూరు : వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని హోమియో వైద్యురాలు ఆర్.రజిత తెలిపారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జ్వరం, కళ్ల కలక, ఇతర సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులను పరీక్షించి మందులు అందజేశారు.

ఫర్టిలైజర్ షాపుల్లో విద్యార్థుల అధ్యయనం

కురవి : మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపుల్లో వరంగల్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు హరిప్రియ, కీర్తన, ప్రవళిక, రంజని, రకిత గురువారం అధ్యయనం చేశారు. వారు నాలుగు నెలల పాటు క్షేత్రస్థాయి శిక్షణ తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఎరువుల దుకాణాలను సందర్శించి క్రయ, విక్రయాలను పరిశీలించారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

తొర్రూరు : అధికారంలోకి వస్తే ఎస్టీ వర్గీకరణ చేస్తామన్న వ్యాఖ్యలను టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వెనక్కి తీసుకోవాలని గిరిజన సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు ధరావత్ జైసింగ్ నాయక్ కోరారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

'పీఆర్‌టీయూతోనే సమస్యల పరిష్కారం'

డోర్నకల్ : ఉపాధ్యాయుల సమస్యలు పీఆర్‌టీయూ పోరాటాలతోనే పరిష్కారమౌతాయని మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు తెలిపారు. మండలంలోని తొడేళ్లగూడెం జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టీటీయూ జిల్లా అధ్యక్షుడు సంగయ్య పీఆర్‌టీయూలో సభ్యత్వం తీసుకున్నారు. సీతారాములు మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేస్తున్నామని తెలిపారు.

యువత రాజకీయాల్లో రాణించాలి

మరిపెడ రూరల్ : యువత రాజకీయాల్లో రాణించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డీఎస్.రవిచంద్ర అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్యానాయక్‌కు టికెట్ రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ దంతాలపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు ఎల్లంపేటలో ఎమ్మెల్యే తనయుడు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడారు.

సర్వేలో లబ్ధిదారులను ఎంపిక చేయాలి

కురవి : గృహలక్ష్మి, బీసీ, మైనార్టీ రుణాల లబ్ధిదారులను అధికారుల సర్వే ఆధారంగా ఎంపిక చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు గ్రామాల్లో సర్వే చేస్తున్నా బీఆర్ఎస్ నేతలు వారి అనుచరులకు ఎమ్మెల్యే ద్వారా పంపిణీ చేస్తున్నారని తెలిపారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నెల్లికుదురు : ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ కోరారు. మండల అధ్యక్షుడు బాబు ఆధ్వర్యంలో పాఠశాలల్లో అధ్యయనం చేశారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

కేసముద్రం : మండలంలోని ధన్నసరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీని ఎన్నుకున్నట్టు టీపీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడుగా కొండా సురేష్, బీసీ సెల్ అధ్యక్షుడుగా మునేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా బోడ బాలు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సుమన్, యూత్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎన్నికైనట్టు పేర్కొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడండి

తొర్రూరు రూరల్ : కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడాలని ఆ పార్టీ శ్రేణులకు జిల్లా సీనియర్ నాయకుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్ సూచించారు. కంఠాయపాలెం, జీకేతండాల్లో పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. జీకేతండా కమిటీ అధ్యక్షుడిగా అజ్మీరా రమేష్, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు గోపాల్, ఉపాధ్యక్షుడుగా బానోతు సుధాకర్, సహాయ కార్యదర్శిగా గుగులోతు జగన్, కంఠాయపాలెం కమిటీ అధ్యక్షుడిగా మోకాటి వెంకన్న, ఉపాధ్యక్షులుగా నాలం ఉపేందర్, గంగాధరి ఏకాంబ్రం, ప్రధాన కార్యదర్శిగా మందపురి కుమార్, కోశాధికారిగా బానోతు మురళి, సహాయ కార్యదర్శిగా మోహన్ రెడ్డి, కొండ వెంకన్న ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడిగా సంతోష్

పెద్దవంగర : గంట్లకుంటలో కాంగ్రెస్ గ్రామ యూత్ కమిటీని మండల యూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీసు హరికృష్ణ, మహేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంతోష్, ఉపాధ్యక్షుడిగా చింతల రాకేష్, ప్రధాన కార్యదర్శిగా జాతోతు శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా మైలపాక గోపీ, సలహాదారుగా రాపోలు ఉమేష్, కోశాధికారిగా గుర్రం దేవరాజ్ ఎన్నికయ్యారు.

క్రియాశీల పోరాటాలకు సిద్ధం కావాలి

గూడూరు : ఉపాధ్యాయులు క్రియాశీల పోరాటాలకు సిద్ధం కావాలని టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిగిళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. ఆ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడారు.